జాతీయ వార్తను
ఈ-పేపర్‌లోనూ,
డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు.జాతీయవార్త.
కామ్‌లో కూడా వీక్షించవచ్చు.
epaper:jatheeyavaartha.com
www.jatheeyavaartha.com

జాతీయ
# వార్త
తెలుగు దిన పత్రిక

చదవండి.. చదివించండి..
జాతీయ వార్త తెలుగు దినపత్రిక
మా పత్రిక అభివృద్ధికి పాఠకులు, శ్రేయోభిలాషులు, మిత్రులు, అధికారులు సహకరించాలని మనవి. మీమీ మండలాల్లో ఏమైనా సమస్యలు ఉన్నాయా.. ఎవరైనా ఇబ్బందులు పెడుతున్నారా.. అయితే వాటిని మా దృష్టికి తీసుకురండి.. వాటిని జాతీయ వార్త తెలుగు దిన పత్రిక ద్వారా ప్రచురించి మీ సమస్యలను రాజకీయ నాయకులు, అధికారుల దృష్టికి తీసుకువెళతాం - ఎడిటర్, ఫోన్: 9963063761
epaper:jatheeyavaartha.com www.jatheeyavaartha.com

ఆదివారం | 2-11-2025 | శ్రీకాకుళం | సంపుటి: 2 సంచిక: 500 పేజీలు: 4 వెల: రూ.7




# అయ్యో.. దేవుడా!




✳ కాశీబుగ్గ వేంకటేశ్వర స్వామి సన్నిధిలో తొక్కిసలాట
✳ తొమ్మిది మంది ప్రాణాలు హరి ✳ 25మందికిపైగానే క్షతగాత్రులు
✳ హాహాకారాలతో నిండిన ఆలయ ఆవరణ ✳ కార్తీక ఏకాదశి సందర్భంగా ఆలయానికి పోటెత్తిన భక్తులు ✳ క్యూలైన్‌లో విరిగిన రెయిలింగ్ ✳ ఒక్కసారిగా తోపులాట ✳ సంఘటనా స్థలానికి పోలీసులు భారీగా తరలింపు ✳ క్షతగాత్రులకు ఆస్పత్రులకు తరలింపు
✳ మృతుల కుటుంబాలు, క్షతగాత్రులను పరామర్శించిన మంత్రులు
✳ దిగ్భ్రాంతిని వ్యక్తం చేసిన ప్రధాని మోదీ, సీఎం చంద్రబాబు
✳ ఆర్థికసాయం ప్రకటించిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ✳ సంఘటనపై అధికారులు విచారణ ✳ పలాస, టెక్కలి నియోజకవర్గాల్లో విషాదం

4లో

హరినామస్మరణతో మార్మోగిన ఆలయంలో ఒక్కసారిగా హాహాకారాలు మిన్నంటాయి. ఎటుచూసినా క్షతగాత్రులు, మృతుల కుటుంబాల ఆర్తనాదాలతో నిండిపోయింది. మృత్యువాత పడిన వారిని చూసి అయ్యో.. దేవుడా.. నీకిది తగునా అంటూ ఆయా కుటుంబాల రోదనలు వినిపించాయి. మహిళలు గుండెలవిసేలా హృదయ విదారకంగా తమ వారి ముందు కన్నీటి పర్యంతమయ్యారు. కార్తీక ఏకాదశి రోజున కాశీబుగ్గ వేంకటేశ్వర స్వామి ఆలయంలో శనివారం జరిగిన తొక్కిసలాటలో తొమ్మిది మంది ప్రాణాలు కోల్పోగా, సుమారు 25 మందికిపైగానే గాయాలపాలై ఆసుపత్రిబాట పట్టారు. దీంతో పలాస, టెక్కలి నియోజకవర్గాల్లో విషాదం చోటుచేసుకుంది.




పలాస, నవంబరు 1 (వార్త):





## పొట్టి శ్రీరాములు సేవలు శ్లాఘనీయం



**జలుమూరు, నవంబరు 1(వార్త):** ఆంధ్ర రాష్ట్ర అవతరణ కోసం పొట్టి శ్రీరాములు చేసిన త్యాగం, ఆయన సేవలు ఎప్పటికీ శ్లాఘనీయమని హెచ్ఎం మాధవరావు, ఉపాధ్యాయులు మెండ రామారావు, లక్ష్మణరావు, ప్రసాదరావు కొనియాడారు. శనివా రం జలుమూరు ఆదర్శ ప్రాథమిక పాఠశాలలో పొట్టి శ్రీరాములు జయంతి సంద ర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. 58 రోజుల పాటు ఆమరణ నిరాహార దీక్ష చేసి ఆయన అమరుడైనట్లు విద్యార్థులకు తెలియజేశారు. ఆయన సేవలు ఎనలేని వన్నారు. కార్యక్రమంలో విద్యార్థులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి పేడాడ ఆర్థిక సాయం



**జి.సిగడాం, నవంబరు 1(వార్త):** మొంథా తుపానుతో కురిసిన వర్షాలకు నష్టం వాటిల్లిన బాధిత కుటుంబానికి ప్రముఖ న్యాయ వాది, వైఎస్ఆర్సీపీ జిల్లా కార్యదర్శి పేడాడ శ్రీరామ్మూర్తి శనివా రం ఆర్థిక సహాయాన్ని అందించారు. ఇటీవల తుపాన్ ప్రభా వంతో పడిన వర్షంకు పెంట గ్రామానికి చెందిన యండమూరి సత్యం పూరింటి గోడ కూలిపోయిన విషయం తెలుసుకున్న శ్రీరామ్మూర్తి తన వంతుగా బియ్యం, దుప్పట్లు, నగదును అంద జేశారు. రజక కులానికి చెంది, పేదరికంలో ఉన్న సత్యం కుటుం బాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని ఆయన కోరారు. ప్రతీ ఒక్కరూ బాధిత కుటుంబాలకు సహాయం చేయటంతో ముందుండాలని ఆయన కోరారు. ఈయన వెంట కూటమి నాయకులు మక్క విజ యలక్ష్మి, మక్క నారాయణరావు, ఎన్ని సింహచలం, పేడాడ నారా యణరావు, తదితరులు ఉన్నారు.

## మోహనరావు సేవలు అమూల్యం



**సోంపేట, నవంబరు 1(వార్త):** సోంపేట మేజర్ పంచాయతీ మాజీ సర్పంచ్ తెలుకల మోహనరావు సేవలు అమూల్యమైనవని ఆ సామాజిక వర్గ ప్రతినిధులు పేర్కొన్నారు. సోంపేటలోని శ్రీ సోమేశ్వర ఆలయంలో శనివారం కార్తీక ఏకాదశి సందర్భంగా తెలుకల సామాజికవర్గం ఆధ్వర్యంలో భక్తులకు అన్న ప్రసాద వితరణ నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ మోహ నరావు, అన్నపూర్ణ దంపతులను ఘనంగా సన్మానించి వారి సేవ లను కొనియాడారు. సర్పంచ్‌గా సోంపేట అభివృద్ధికి ఆయన చేపట్టిన కార్యక్రమాలు ఇప్పటికీ ప్రజలకు ఎంతగానో ఉపయో గపడుతున్నాయన్నారు. కార్యక్రమంలో తెలుకల సామాజిక వర్గ ప్రతినిధులు పాల్గొన్నారు.

## పొందూరు పుట్టుగలో వైద్య శిబిరం



**కవిటి, నవంబరు 1(వార్త):** పొందూరు పుట్టుగ గ్రామంలో శ్రీకాకుళం జెమ్స్ ఆసుపత్రి ఆధ్వర్యంలో శనివారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరానికి మంచి స్పందన లభిం చింది. గ్రామంతో పాటు ఇతర గ్రామాల నుంచి 140 మంది హాజరై వైద్య పరీక్షలు చేయించుకున్నారు. అవసరమైన వారికి ఉచితంగా మందులు అందజేశారు. కార్యక్రమంలో జెమ్స్ వైద్య సిబ్బంది, గ్రామస్తులు బింగి తాతయ్య, పొందూరు కోటేశ్వర రావు, ఇంటనుక మోహనరావు తదితరులు పాల్గొన్నారు.

## రేపు అన్న క్యాంటీన్ ప్రారంభం

**కోటబొమ్మాళి, నవంబరు1(వార్త):** కోటబొమ్మాళి తహసీల్దార్ కార్యాలయం ఎదురుగా నూతనంగా నిర్మించిన అన్న క్యాంటీన్‌ను ఈనెల 3న వ్యవసాయశాఖామంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ప్రారంభించనున్నట్లు టీడీపీ కార్యాలయ వర్గాలు తెలిపాయి. గత ప్రభుత్వంలో 223 రోజుల పాటు మంత్రి అచ్చెన్నాయుడు సొంత ఖర్చులతో క్యాంటీన్ నిర్వహించారని, ప్రభుత్వం వచ్చిన తరువాత శనివారం నాటికి 353 రోజులు పూర్తి చేసుకుందని వారు తెలి పారు. ప్రజలకోసం ఏర్పాటు చేసిన ఈ క్యాంటీన్ పేదలు విని యోగించుకోవాలని వారు కోరారు.




# పలాస దుర్ఘటన బాధితులకు పరామర్శ

**పలాస, నవంబరు 1(వార్త):** కాశీబుగ్గలోని పండా వారి వేంకటేశ్వరాలయంలో శనివారం జరిగిన తొక్కిసలాట ఘట నలో మృతుల కుటుంబాలను, పలాస కమ్యూనిటీ హెల్త్ సెంటర్లో చికిత్స పొందుతున్న క్షతగాత్రులను జూనియర్ సివిల్ జడ్జి యు.మాధురి పరామర్శించారు. ఈ సంఘటన ఎలా జరిగిందో వారిని అడిగి తెలుసుకున్నారు. వారందరికీ కూడా ఉచిత న్యాయ సహాయము మండల న్యాయ సేవా సంఘం తరపున అందుబాటులో ఉంటుందని, కార్యాలయ ఫోన్ నెంబరుకు లేదా సిబ్బంది ఫోన్ నెంబర్లను సంప్ర దించి ఉచితంగా న్యాయ సహాయము పొందవచ్చని వారికి సూచించారు.

**మృతుల కుటుంబాలకు**

**మున్సిపల్ ఛైర్మన్ గిరిబాబు ఓదార్పు**

కాశీబుగ్గ వెంకటేశ్వర ఆలయం వద్ద జరిగిన దుర్ఘటనలో చనిపోయిన వ్యక్తుల కుటుంబాలను మున్సిపల్ ఛైర్మన్ బల్ల గిరిబాబు తదితరులు శనివారం పరామర్శించారు. వారిని ఓదార్చారు. తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు.





**తీవ్ర విషాదకరం**



**ఇచ్ఛాపురం:** కాశీబుగ్గ వేంకటేశ్వర స్వామి ఆలయంలో జరిగిన తొక్కిసలాటలో 9 మంది ప్రాణాలు కోల్పోవడం విషాదకర మని జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్ పిరియా విజయ అన్నారు. ఈ దుర్ఘటనలో ప్రాణాలు కోల్పో యిన వారి కుటుంబాలకు ఆమె ప్రగాఢ సానుభూతి తెలియ జేశారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

## నరసన్నపేటలో పింఛన్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే



**నరసన్నపేట, నవంబరు 1(వార్త):** నరసన్నపేటలోని గాంధీనగర్, కోవిలి వీధిలోని లబ్ధిదారుల ఇళ్ల వద్దకే శనివారం ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి వెళ్లి పింఛన్లు అందజేశారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ 'ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం ప్రతి నెల 1వ తేదీన లబ్ధిదారుల గృహాలకే పింఛన్లు చేరేవిధంగా వ్యవస్థను బలోపేతం చేశామని పేర్కొన్నారు. ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఆయన తెలిపారు. కార్యక్రమంలో నియోజకవర్గ సమన్వయకర్త బగ్గు అర్చన, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ కళింగ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ రోణంకి కృష్ణంనాయుడు, కూటమి నాయకులు, అధికా రులు, సిబ్బంది, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## నియోజకవర్గ స్థాయి పోటీల్లో విజేతలు వీరే



**ఇచ్ఛాపురం, నవంబరు 1(వార్త):** రాజ్యాంగ దినోత్స వం సందర్భంగా ఇచ్ఛాపురంలోని ప్రభుత్వ ఉన్నత పాఠ శాలలో నియోజకవర్గ స్థాయి వక్తృత్వ, వ్యాసరచన, క్విజ్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో నియోజకవర్గం నుంచి 12 మంది విద్యార్థులు పాల్గొనగా వీరిలో ముగ్గురు విజేతలుగా నిలిచారు. ఆరాధ్య పాణిగ్రహి (ఎంఎస్ పల్లి మోడల్‌స్కూల్, కంచిలి మండలం) మొదటి స్థానం, కె.స్నేహ (కొత్త శాసనం- ఇచ్ఛాపురం మండలం) ద్వితీయస్థానం, ఆర్.వెన్నెల సోంపేట మోడల్‌స్కూల్ తృతీయ స్థానంలో నిలిచారు. విజేతలు ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీకి సందర్శన నిమిత్తం ప్రభుత్వం తరపున వెళ్లనున్నారని ఎంఈవోలు కురమాన అప్పా రావు, ఎస్.విశ్వనాథం తెలిపారు. కార్యక్రమంలో వమ్మ రవల్లి డైట్ అధ్యాపకులు శరత్‌కుమార్, ధనుంజయ, చిట్టిబాబు, ప్రధానోపాధ్యాయులు సూర్యారావు, ఉపా ధ్యాయులు, విద్యార్థులు దేవరాజు, సోమేశ్వరరావు, సత్యనారాయణ, మోహనరావు, గణేష్, తులసీరావు తదితరులు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వంలోనే మౌలిక సదుపాయాల కల్పన

**కోటబొమ్మాళి, నవంబరు 1(వార్త):** మౌలిక సదుపా యాల కల్పన కూటమి ప్రభుత్వంలో ముమ్మరంగా జరు గుతోందని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి బోయిన గోవింద రాజులు అన్నారు. శనివారం కోటబొమ్మాళిలోని కర ణాల వీధి నుంచి ఊరమ్మతల్లి ఆలయం వరకు నిర్మించ నున్న సీసీ రోడ్డుకు ఆయన భూమి పూజ చేశారు. సుమారు రూ.50లక్షల అంచనాల వ్యయంతో గ్రామం లో సీసీ రోడ్డు నిర్మాణం జరుగుతోందన్నారు. తాగునీరు అందించేందుకు రూ.600కోట్లు వ్యయంతో ప్రభుత్వం ప్రణాళికలు చేపట్టిందని, ఫలితంగా గ్రామంలో తాగు నీటి సమస్య ఉండదన్నారు. అంతకుముందు ఎన్టీఆర్ భరోసా పింఛన్లను పలువురికి అందజేశారు. కార్యక్ర మంలో మండల పార్టీ అధ్యక్షుడు బోయిన రమేష్, మాజీ సర్పంచ్ దేవాది సింహాద్రమ్మ, టీడీపీ పట్టణ అధ్యక్షుడు కోరాడ గోవిందరావు, కొత్తమ్మతల్లి ఆలయ పాలకమండలి అధ్యక్షుడు కోరాడ చిన్నగోవింద, కల్లి నాగయ్యరెడ్డి, లక్ష్మణరెడ్డి, నౌగాపు నాగరాజు, టీపీ పంగ రమేష్ తదితరులు పాల్గొన్నారు.





## మాకివలస పీహెచ్‌సీని ఆకస్మిక తనిఖీ చేసిన బగ్గు

**నరసన్నపేట, నవంబరు 1(వార్త):** మాకివలస పీహెచ్‌సీని ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. వైద్యులు, సిబ్బంది ఏ మేరకు ఉన్నారో అడిగి తెలుసు కున్నారు. రోగులకు మర్యాదపూర్వక వైద్యాన్ని అందించాలని సూచించారు. అనంతరం ఆయుష్ కేంద్రాన్ని పరిశీలించి హోమియోపతి మందులు విధానాన్ని అడిగి తెలుసుకున్నారు. వైద్యులు సీతామాలక్ష్మి ఆయనకు పరీక్షలు చేసి హోమియోపతి మందులను అందజేశారు.

## 7న మెగా జాబ్ మేళా



**నరసన్నపేట, నవంబరు 1(వార్త):** కోటబొమ్మాళిలోని వంశ ధార డిగ్రీ కళాశాలలో నవంబర్ 7న జాబ్ మేళా జరగనుంది. ఈ మేళా ఏపీ స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించనున్నారని జిల్లా అధికారి సాయికుమార్ తెలిపారు. పలు కంపెనీలు పాల్గొంటాయన్నారు. పదో తరగతి, ఇంటర్, ఐటీఐ, డిప్లొమా, డిగ్రీ పూర్తి చేసిన అభ్యర్థులు ఈ మేళాకు అర్హులన్నారు. అభ్యర్థులు తప్పనిసరిగా naipunyam.ap. gov.inవెబ్‌సైట్‌లో రిజిస్టర్ చేసుకుని,హాజరవ్వాలని తెలిపారు.

## బొడ్డఖాళీ వేంకటేశ్వర ఆలయానికి పోటెత్తిన భక్తులు

**ఇచ్ఛాపురం, నవంబరు 1(వార్త):** బొడ్డఖాళీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి ఆలయానికి శనివారం భక్తులు పెద్ద ఎత్తున పోటెత్తారు.కార్తీక ఏకాదశి కావడం తో ఊహించిన దానికంటే ఎక్కువగానే భక్తులు వచ్చారు. పెద్ద ఎత్తున పూజలు అభిషేకాలు నిర్వహించారు. అన్నదానం జరిపారు.



జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం

## యువసూర్య మాసోత్సవాలు ప్రారంభం



**ఇచ్ఛాపురం, నవంబరు1(వార్త):** ఎం.తోటూరులో యువసూర్య చారిటబుల్ ట్రస్టు మాసోత్సవాలు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా ఆదిత్య కాలేజీ నుంచి పూర్ణ థియేటర్ వరకు బాలికల విద్య, పరిసరాల పరిశుభ్రత మనందరి బాధ్యతపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ట్రస్ట్ చైర్మన్ న్యాయవాది రాంబాబు మాట్లాడుతూ ప్రతీ ఒక్కరూ విద్యార్థి దశ నుంచే సేవాభావం అలవర్చుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యుడు గోపి, ప్రేమ్ దోలాయి, చిన్ని బైరి, దేవా, కృష్ణ, ఈశ్వరరావు, వరద, శ్రీను, గోవింద్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమం కూటమికే సాధ్యం

**-ఎమ్మెల్యే మామిడి గోవిందరావు**



**మెళియాపుట్టి, నవంబరు 1(వార్త):** గ్రామాల అభివృద్ధి, ప్రజా సంక్షేమం ప్రజలకు అందించడం కూటమి ప్రభుత్వానికే సాధ్యమని ఎమ్మెల్యే మామిడి గోవిందరావు అన్నారు. శనివారం ఆయన పెద్దలక్ష్మీపురంలో లబ్ధిదారులకు పెన్షన్ల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమం తదితర అంశాలను ప్రజలకు వివరించారు.

కార్యక్రమంలో పీఏసీఎస్ అధ్య క్షులు సలాన మోహనరావు, పాతపట్నం ఏఎంసీ ప్రతి నిధి బైరిసింగి దినకర్, ఎంపీడీవో నరసింహ ప్రసాద్ పండా, టీడీపీ జిల్లా మహిళా ఉపాధ్యక్షురాలు బూర్లె లలితకుమారి, డిప్యూటీ తహసీల్దార్ రాము, మాజీ మండల అధ్యక్షుడు బైరిసింగి లక్ష్మీనారాయణ, మండల యువత అధ్యక్షుడు బస్వా పరమేష్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు నంబాల వెంకటరావు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ అనపాన రాజశేఖరరెడ్డి, నాయ కులు అధికారులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# మహిళా సంఘాల ప్రగతికి ఈ నారీ



**మందస, నవంబరు 1(వార్త):** మహిళా సంఘాలకు సరైన అవగాహన, వాటి ప్రగతికి పంచ సూత్రాల అమలు అందరికీ అందుబాటులో ఆన్‌లైన్ లావాదేవీలను యాప్ ద్వారా తెలియపరుచుటకు ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా కృషి చేస్తోందని వెలుగు జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ అసిస్టెంట్ ప్రాజెక్ట్ మేనేజర్ పైడి కూర్మారావు తెలిపారు. మందసలోని మండల వెలుగు కార్యాలయంలో సిబ్బంది సమీక్షా కార్యక్రమంలో శనివారం ఆయన పాల్గొని మాట్లాడారు. మన డబ్బులు-మన లెక్కలు కార్యక్రమం సమర్థవంతంగా అమలు చేసే ఉద్దేశంతో ప్రతీ పది సంఘాలకు ఒక విద్యావంతురాలైన మహిళను ఈ నారీగా గుర్తించి ఆన్‌లైన్‌లో ట్యాగ్ చేయాలన్నారు. అన్ని సంఘాల పూర్తి వివరాలను ఆన్‌లైన్‌లో సక్రమంగా నమోదు చేయించి, ప్రతి నెల జరుగుతున్న లావాదేవీలను, పుస్తక నిర్వహణను పకడ్బందీగా, పక్కాగా నిర్వహించాల్సి ఉందని సిబ్బందికి సూచించారు. షెడ్యూల్ ప్రకారం సంఘ సభ్యులందరికీ మీటింగ్ జరిపించి ఆన్‌లైన్‌లో పొదుపులు, అప్పులు, అన్ని ఆర్థిక లావాదేవీలను పొందుపరచాలన్నారు. ప్రతీ మహిళా తనతో పాటు ఇద్దరు, ముగ్గురికి గ్రామాల్లో పని కల్పించేటట్లు ప్రణాళికలు తయారు చేసుకొని బ్యాంకుల రుణ సహకారంతో ఎంటర్‌ప్రెన్యూర్ యాక్టివిటీలను గ్రౌండింగ్ చేయించాలని సిబ్బందికి ఆదేశించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న అన్ని అభివృద్ధి సంక్షేమ పథకాలను గ్రామీణ మహిళలందరికీ తప్పనిసరిగా అవగాహన కల్పించాలన్నారు. కార్యక్రమంలో లీగల్ కోఆర్డినేటర్ తారకమోహన్, క్లస్టర్ కోఆర్డినేటర్లు ముఖలింగం, మంగమ్మ, బాలకృష్ణ, మీనాక్షి, డేటా ఎంట్రీ ఆపరేటర్ రాజారావు, అకౌంటెంట్ కళ్యాణి, కృష్ణకుమారి తదితరులు పాల్గొన్నారు.

# జలుమూరులో ఆధునిక రైస్ మిల్లు ప్రారంభం

**జలుమూరు, నవంబరు 1(వార్త):** అక్కురాడలో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో నిర్మితమైన శ్రీ పంచిరెడ్డి శిమ్మన్న మోడరన్ రైస్ మిల్లును శనివారం ఘనంగా ప్రారంభించారు. కార్యక్రమానికి శాసన సభ్యుడు బగ్గు రమణమూర్తి, కోటబొమ్మాళి పీఏసీఎస్ మాజీ అధ్యక్షుడు కింజరాపు హరివరప్రసాద్, నియోజకవర్గ సమన్వయకర్త బగ్గు అర్చన ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.

ఈ సందర్భంగా శాసనసభ్యులు రమణమూర్తి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో పరి శ్రమల స్థాపనతో ఉపాధి అవకాశాలు పెరుగుతా యని, రైతులకు కూడా సౌకర్యవంతమైన రైస్ ప్రాసె సింగ్ వ్యవస్థ అందుబాటులోకి వస్తుందని తెలిపారు. అభివృద్ధి పథంలో ప్రతి గ్రామం ముందుకు సాగేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. పీఏసీ ఎస్ అధ్యక్షుడు హరివరప్రసాద్ మాట్లాడుతూ, ఈ మిల్లు స్థానిక రైతులకు మరింత లాభదాయకంగా ఉండబోతోందని, ఆధునిక పద్ధతుల ద్వారా ధాన్య నాణ్యతను కాపాడుకోవచ్చన్నారు. కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని మిల్లు యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలిపారు.



# సోంపేట వైసీపీ కేడర్‌ను విస్మరించడం తగదు



**సోంపేట, నవంబరు 1(వార్త):** సోంపేట మేజర్ పంచాయతీలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కేడర్‌పై నేతల తీరు ఎంత మాత్రం సరికాదని పలువురు కార్యకర్తలు ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికల సందర్భాల్లో క్యాడర్ చుట్టూ తిరిగిన నాయకులు ఎన్నికల తర్వాత కూరలో కరివేపాకులా చూస్తున్నారని పేర్కొన్నారు. వైసీపీ కార్యకర్తలు శనివారం సాయంత్రం విజయదుర్గ ఆలయ ఆవరణలో సమావేశమయ్యారు. జక్కం రమేష్, పొడుగు కామేష్, పొందూరు బాలరాజు, తెల్లి వైకుంఠల్లరావు తదితరుల ఆధ్వర్యంలో ఈ సమావేశం జరిగింది. సోంపేటలో పట్టున్న వైసీపీని నాయకులు నిర్లక్ష్యంగా వ్యవహరించి చేతులారా బలహీనపరుచుకునేలా వ్యవహరించడం తగదన్నారు. అధికార పార్టీతో నిరంతరం పోరాడుతూ పార్టీ బలోపేతానికి తీవ్రంగా కృషి చేస్తున్న సోంపేట మండలం, ఇచ్ఛా పురం నియోజకవర్గ స్థాయిలో మాత్రం నాయకులు కార్యకర్తలను పట్టించుకోకుండా నేలవిడిచి సాము చేస్తున్నారన్నారు. అన్ని ప్రాంతాల నుంచి వైసీపీ కార్య కర్తలను గుర్తించి పార్టీలో నామినేటెడ్ పదవులు అప్ప గిస్తున్న సోంపేటలో మాత్రం కార్యకర్తలు గుర్తు రాక పోవడం దురదృష్టకరమని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ పరిస్థితుల్లో కార్యకర్తలంతా ఐక్యంగా ఉంటూ పార్టీ కోసం కట్టుబడి పని చేద్దామన్నారు. కార్యకర్తలను విస్మరిస్తున్న నాయకులను దరిచేరనియ్యవద్దని పలువురు సూచించారు. సమావేశంలో పొందూరు శిరమయ్య, వైస్ రాజు నాగు, పిట్ట హేమచంద్ర, సంగారు గోవిందు, తోట ఢిల్లీరావు, బొమ్మిడి ధర్మారావు, నెహ్రూ తదితరులు పాల్గొన్నారు.

## నీట మునిగిన లుకలాం ఉన్నత పాఠశాల



**నరసన్నపేట, నవంబరు 1(వార్త):** ఇటీవల కురిసిన భారీ వర్షాలకు లుకలాం ఉన్నత పాఠశాల నీట మునిగింది. కేవలం వర్షం నీరే కాకుండా గ్రామంలోని కాలువల ద్వారా, స్కూలును ఆనుకుని ఉన్న వాటర్ ట్యాంక్ లీక్ అయ్యి కొంతమేర నీరు పాఠశాలలో చేరింది. దీంతో పాఠశాల పరిసరాలు చెరువుని తలపిస్తున్నాయి. విద్యార్థులు స్కూలుకి రావడానికి ఇబ్బందులు పడుతున్నారు. నీటి తొలగించాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

## నష్టపోయిన రైతులను ఆదుకోవాలి



**సారవకోట, నవంబరు 1(వార్త):** వరి పంట నష్ట పోయిన రైతులను ఆదుకోవాలని వైస్ ఎంపీపీ శోభనాపురం మురళి ప్రభుత్వాన్ని కోరారు. శుక్రవారం ఆయన సారవకోట మండలం ధర్మలక్ష్మీపురం గ్రామంలో వరి పంట నష్టం జరిగిన పొలాలను రైతులతో కలసి పరిశీలించారు. మండలంలో వందల ఎకరాలలో పంట నష్టం జరిగిందని, ఆ రైతులను ప్రభుత్వం ఆదుకోవాలన్నారు.

## మహిళా డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయండి

**ఇచ్ఛాపురం, నవంబరు 1(వార్త):** ఇచ్ఛాపురంనకు గతంలో మంజూరైన డిగ్రీ కళాశాలను ఏర్పాటు చేయాలని నేస్తం సంస్థ అధ్యక్షుడు కట్టా సూర్యప్రకాష్ కోరారు. గత తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో మంజూరైనా, ఆ తర్వాత ఆగిపోయిందన్నారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వ హయాంలో అమల్లోకి తీసుకు రావాలని కోరారు.

## రత్తకన్న త్రినాథ మందిరంలో పూజలు



**ఇచ్ఛాపురం, నవంబరు 1(వార్త):** ఇచ్ఛాపురంలోని రత్తకన్న తోట వీధిలో గల త్రినాథస్వామి మందిరంలో కార్తీక మాసం పూజలు ఘనంగా నిర్వహిస్తున్నారు. ఏకాదశి నుంచి పౌర్ణమి వరకు ఈ దశమ పూజలు జరుగుతాయని సభ్యులు తెలిపారు.

## పొట్టి శ్రీరాములుకు ఘన నివాళి

**నరసన్నపేట, నవంబరు 1(వార్త):** నరసన్నపేటలోని వైసీపీ కార్యాలయంలో స్వర్గీయ పొట్టి శ్రీరాములు జయంతి వేడుక లను ఘనంగా నిర్వహించారు. శనివారం నిర్వహించిన ఈ కార్యక్రమంలో భాగంగా నియోజకవర్గ వైసీపీ ఇన్‌చార్జి ధర్మాన కృష్ణచైతన్య ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంఅ ఆయన మాట్లాడుతూ..ఆంధ్ర రాష్ట్ర అవతరణ కోసం పొట్టి శ్రీరాములు చేసిన సేవలు మరిచిపోలేని వన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ ఆరంగి మురళీధర్ తదిత రులు పాల్గొన్నారు.



జాతీయ
వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం



## మృతుల వివరాలివే..

కాశీబుగ్గ వేంకటేశ్వరస్వామి ఆలయంలో జరిగిన తొక్కిసలాటలో మృతి చెందిన వారి పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి. టెక్కలి మండలం రామేశ్వరం గ్రామానికి చెందిన ఎదూరి చిన్నమ్మి (50), పిట్టలసరియా గ్రామానికి చెందిర రాపాక విజయ (48), వజ్రపుకొత్తూరు మండలం దుక్కవానిపేట పల్లెవూరు గ్రామానికి చెందిన మురిపింటి నీలమ్మ (60), మందస మండలం బెల్లుపట్టియా గ్రామానికి చెందిన దువ్వు రాజేశ్వరి (60), గుడ్డిభద్ర గ్రామానికి చెంది రూపా, మందసకు చెందిన బోర బృందావతి, నందిగాం మండలం శివరాంపురం గ్రామానికి చెందిన చిన్ని యశోదమ్మ (56), సోంపేట మండలం బెంకిలి గ్రామానికి చెందిన లొట్ల నిఖిల్ (13), పలాసకు చెందిన డొక్కర అమ్మడమ్మలు ఉన్నారు. అలాగే మరికొందరు ఉన్నారు.



# అయ్యో.. దేముడా!





**పలాస, నవంబరు 1 (వార్త):** కార్తీక ఏకాదశిని పురస్కరించుకుని కాశీబుగ్గలోని వేంకటేశ్వర స్వామి ఆలయానికి భక్తులు శనివారం పోటెత్తారు. ఉదయం నుంచి భక్తుల దర్శనాలు సాఫీగానే సాగుతున్నాయి. హరినామస్మరణతో మార్మోగింది. అయితే మెట్లు ఉన్న మార్గంలో 11.45 గంటలకు క్యూలైన్‌లో ఓ రెయిలింగ్ విరిగిపోయింది. దీంతో వెనుకనుంచి ఒక్కసారిగా తొక్కిసలాట జరిగింది. ఈ ఘటనలో తొమ్మిది మంది భక్తులు మృతి చెందగా, మరో 25మందికి పైగానే తీవ్ర గాయాలయ్యాయి. విషయం తెలుసుకున్న పోలీసులు హుటాహుటిన ఘటనాస్థలానికి చేరుకుని పరిస్థితి ఉద్రిక్తంగా మారకుండా అన్ని చర్యలు చేపట్టారు. ఘటనాస్థలిలో సహాయక చర్యలు తీసుకున్నారు. క్షతగాత్రులను స్థానిక ఆస్పత్రులకు తరలించారు. మృతుల్లో ఎనిమిది మహిళలు ఉన్నారు. కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, ఎస్పీ కేవీ మహేశ్వర్ రెడ్డి, జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్, స్థానిక ఎమ్మెల్యే గౌతు శిరీష తదితరులు పలాస చేరుకుని సహాయక చర్యలను స్వయంగా పర్యవేక్షించారు.

### కాశీబుగ్గ ఘటనపై విచారణకు ఆదేశం

వేంకటేశ్వర స్వామి ఆలయం వద్ద జరిగిన తొక్కిసలాటపై సమగ్ర విచారణ జరిపి తక్షణమే నివేదిక సమర్పించాలని కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్‌కర్.. ముగ్గురు అధికారులతో కూడిన విచారణ బృందాన్ని నియమిస్తూ ఆదేశాలు జారీ చేశారు. టెక్కలి ఆర్‌డీవో ఎం.కృష్ణమూర్తి, శ్రీకాకుళం ఏఎస్పీ కె.వి.రమణ, దేవాదాయ శాఖ సహాయ కమిషనర్ ప్రసాద్ పట్నాయక్ ఈ బృందంలో ఉన్నారు. ఈ ఘటనకు సంబంధించి బాధితులకు సమాచారం అందించేందుకు అధికారులు శ్రీకాకుళం కలెక్టరేట్‌లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశారు. సమాచారం కోసం 08942 240557కు ఫోన్ చేసి అవసరమైన సమాచారం తెలుసుకోవచ్చని కలెక్టర్ తెలిపారు.

### ఆలయంతో దేవాదాయశాఖకు సంబంధం లేదు: కలెక్టర్

కాశీబుగ్గలోని వెంకటేశ్వరస్వామి దేవాలయంతో దేవాదాయశాఖకు సంబంధం లేదని శ్రీకాకుళం జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ తెలిపారు. ఇది పూర్తిగా ప్రైవేటు వ్యక్తులకు చెందినదని, సొంత నిధులతో ఓ వ్యక్తి ఆలయం నిర్మించారని పేర్కొన్నారు. భవిష్యత్‌లో ఇలాంటి సంఘటనలు జరగకుండా చర్యలు తీసుకుంటామన్నారు.

### వైసీపీ నేతలను అడ్డుకున్న పోలీసులు

పలాస ఆసుపత్రి వద్ద ఉద్రిక్తత నెలకొంది. కాశీబుగ్గ తొక్కిసలాట ఘటనలో తీవ్రంగా గాయపడిన వారికి పలాస ఆసుపత్రిలో చికిత్స అందిస్తున్నారు. బాధితులను పరామర్శించేందుకు వెళ్లిన వైఎస్సార్‌సీపీ నేత, మాజీ మంత్రి, ధర్మాన ప్రసాదరావును ఆసుపత్రి గేటు వద్ద పోలీసులు అడ్డుకున్నారు. బాధితులను పరామర్శించేందుకు పోలీసులు నిరాకరించారు. పోలీసుల తీరుపై వైఎస్సార్‌సీపీ నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు. దీంతో పలాస ఆసుపత్రి వద్ద మాజీ మంత్రి సీదిరి అప్పలరాజు, వైసీపీ శ్రేణులు బైఠాయించారు. ఇది ప్రభుత్వ వైఫల్యమేనని ధర్మాన ప్రసాదరావు మండిపడ్డారు.

### క్షతగాత్రులకు డాక్టర్ సీదిరి సేవలు

కాశీబుగ్గ వేంకటేశ్వర స్వామి సన్నిధిలో శనివారం జరిగిన తొక్కిసలాట దుర్ఘటనతో 10 మంది ప్రాణాలు కోల్పోవడం, మరికొందరికి తీవ్ర గాయాలయ్యాయి. విషయం తెలుసుకున్న మాజీ మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు సంఘటన స్థలానికి చేరుకుని గాయపడిన వారికి వైద్యసేవలు అందించారు. పలువురికి సీపీఆర్ చేశారు. క్షతగాత్రులను స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించేలా చర్యలు చేపట్టారు.



### రెయిలింగ్ ఊడటంతోనే ప్రమాదం: హెూంమంత్రి అనిత

కాశీబుగ్గ ఆలయ తొక్కిసలాట ఘటనపై హెూంమంత్రి అనిత స్పందించారు. ఈ ప్రమాదంలో గాయపడిన వారికి మెరుగైన చికిత్స అందించాలని అధికారులను ఆదేశించారు. ఈ ఆలయానికి ప్రతి వారం 1500 నుంచి 2 వేల మంది భక్తులు దర్శనం కోసం వస్తారని తెలిపారు. ఆలయం మొదటి అంతస్తులో ఉంటుందని.. 20 మెట్లు ఎక్కి పైకి వెళ్లే క్రమంలో రెయిలింగ్ ఊడిపడిందని వివరించారు. దీంతో ఒకరిపై ఒకరు పడి తొక్కిసలాట చోటుచేసుకున్నట్లు పేర్కొన్నారు. ఈ ఘటనలో భక్తులు మృతి చెందడం బాధాకరమన్నారు.









### భక్తులు ఇంతమంది వస్తారని అనుకోలేదు: హరి ముకుంద్‌పండా

సాధారణంగా ఆలయానికి రెండు వేల మంది వరకు భక్తులు వస్తుంటారని, ఇంత పెద్ద సంఖ్యలో వస్తారని ఊహించలేదని ఆలయ నిర్వాహకుడు హరిముకుంద్‌పండా తెలిపారు. ఇంత మంది వస్తారని తెలియక పోలీసులకు సమాచారం ఇవ్వలేదన్నారు. ఆలయంలోనే హరిముకుంద్ పండాతో మంత్రి అచ్చెన్నాయుడు, ఎమ్మెల్యే శిరీష, కలెక్టర్, ఎస్పీ మాట్లాడారు. ప్రస్తుతం ఆలయ పరిసరాలను పోలీసులు తమ ఆధీనంలోకి తీసుకున్నారు.



### ప్రధాని, సీఎం దిగ్భ్రాంతి

వేంకటేశ్వరస్వామి ఆలయంలో జరిగిన తొక్కిసలాట ఘటనపై ప్రధాని మోదీ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ ఘటన జరగడం విచారకరమని సోషల్ మీడియా వేదికగా స్పందించారు. ఆంధ్రప్రదేశ్‌లోని శ్రీకాకుళం జిల్లాలో గల వేంకటేశ్వరస్వామి ఆలయంలో జరిగిన తొక్కిసలాట ఘటన బాధాకరం. తమ కుటుంబ సభ్యులను కోల్పోయిన వారి గురించే నా ఆలోచనంతా. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నా" అని మోదీ విచారం వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు రూ.2 లక్షల చొప్పున, గాయపడిన వారికి రూ.50,000 చొప్పున ఎక్స్‌గ్రేషియా అందజేస్తామని పీఎంఓ కార్యాలయం ప్రకటించింది. శ్రీకాకుళం జిల్లాలోని కాశీబుగ్గ వేంకటేశ్వర ఆలయంలో జరిగిన తొక్కిసలాట ఘటన కలచివేసిందని సీఎం చంద్రబాబు అన్నారు. ఈ దురదృష్టకర ఘటనలో భక్తులు మరణించడం అత్యంత విషాదకరమన్నారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. గాయాల పాలైన వారికి సత్వర చికిత్స అందించాలని అధికారులను ఆదేశించారు. అలాగే కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు, మంత్రులు అచ్చెన్నాయుడు, కొండపల్లి శ్రీనివాస్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. క్షతగాత్రులకు తక్షణం మెరుగైన వైద్యం అందించాలని జిల్లా కలెక్టర్, ఇతర అధికారులను ఆదేశించారు. మృతుల కుటుంబాలకు సానుభూతి తెలిపారు.

## మృతుల కుటుంబాలకు 15 లక్షలు, క్షతగాత్రులకు 3 లక్షలు

**రాష్ట్ర విద్యాశాఖ మంత్రి లోకేష్**

పలాస – కాశీబుగ్గలోని వెంకటేశ్వర ఆలయంలో జరిగిన తొక్కిసలాట ఘటన శ్రీకాకుళం జిల్లాలో విషాదం నింపింది. ఘటనపై సమాచారం అందుకున్న వెంటనే కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్‌నాయుడు భోపాల్‌లో తన పర్యటనను ఆకస్మికంగా రద్దు చేసుకుని ఘటనా స్థలానికి చేరుకున్నారు. అలాగే విశాఖ విమానాశ్రయంలో మంత్రులు నారా లోకేష్, హెూంమంత్రి అనితలతో కలసి కాశీబుగ్గ చేరుకుని తొలుత ఘటన జరిగిన ఆలయ పరిసరాలను పరిశీలించారు. ఘటనకు గల కారణాలు అడిగి తెలుసుకున్నారు. ఇకపై ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా అధికారులను ఆదేశాలు జారీ చేశారు. అసువులు బాసే స్థాయికి ఘటన జరగడం పట్ల విచారం వ్యక్తం చేస్తూ.. సమగ్ర దర్యాప్తునకు అదేశించారు. అనంతరం పలాస ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న క్షతగాత్రులను మంత్రులు అచ్చెన్నాయుడు, కొండపల్లి శ్రీనివాస్, జిల్లా ఎమ్మెల్యేలతో కలసి పరామర్శించారు. వేగంగా కోలుకోవాలని ధైర్యం చెప్పి మెరుగైన వైద్యం అందించాలని అక్కడి వైద్యాధికారులను ఆదేశించారు. అనంతరం మీడియాతో మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం తరుపున అందిస్తున్న సాయాన్ని తెలిపారు. మృతుల కుటుంబాలకు ఇప్పటికే కేంద్ర ప్రభుత్వం నుండి రెండు లక్షల రూపాయలను, క్షతగాత్రులకు ఏభై వేల రూపాయలను ప్రకటించిందనీ గుర్తు చేసిన నారా లోకేష్.. రాష్ట్ర ప్రభుత్వం తరుపున మృతుల కుటుంబాలకు 15 లక్షలు, క్షతగాత్రులకు మూడు లక్షలు అందజేయనున్నట్టు స్పష్టం చేశారు.



జాతీయ
# వార్త
తెలుగు దిన పత్రిక



## రాష్ట్రస్థాయి స్కూల్ గేమ్స్‌కి విద్యార్థుల ఎంపిక

**ఇచ్ఛాపురం, నవంబరు 1(వార్త):** రాష్ట్ర స్థాయి స్కూల్ గేమ్స్ పోటీలకు ఇచ్ఛాపురం ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు డి.కుమార్(అథ్లెటిక్స్), ఎస్.జయరామ్(అథ్లెటిక్స్), చైతన్య బేహారా (స్విమ్మింగ్) ఎంపికయ్యారు. వీరు ప్రస్తుతం జరగబోయే 69వ రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొనబోతున్నారు. వీరిని పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె సూర్యారావు, మండల విద్యాశాఖ అధికారులు అప్పారావు, విశ్వనాథం, పాఠశాల సెక్రటరీ కామరాజు , సూర్యం, జయలక్ష్మి, జోగేష్, పాఠశాల యాజమాన్య కమిటీ సభ్యులు, వ్యాయామ ఉపాధ్యాయులు టి.గణేష్, శారద, రంగారావు అభినందించారు.



## పేద కుటుంబానికి డీపీడీఎఫ్ సాయం



**మందస, నవంబరు 1(వార్త):** పాతపితాళి గ్రామానికి చెందిన మల్లేన దుర్యోధనకు దున్నవూరు పంచాయతీ అభివృద్ధి వేదిక నాయకులు ఆర్థికసాయం అందజేశారు. ప్రమాదానికి గురైన ఆయనకు రూ.28వేలు పాతపితాళి గ్రామ పెద్దల సమక్షంలో అందించారు. గ్రూపు నుంచి సహాయం చేసిన ప్రతి ఒక్కరికీ వారు ధన్యవాదములు తెలిపారు. కార్యక్రమంలో డీపీడీఎఫ్ నాయకులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ



**ఇచ్ఛాపురం, నవంబరు 1(వార్త):** ఇచ్ఛాపురంలోని 16వ వార్డులో శనివారం ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ చేశారు. మాజీ కౌన్సిలర్ నాగరాజు పాత్రో, వార్డ్ కమిటీ అధ్యక్షుడు శ్యాంసుందర్, కార్యదర్శి జగన్నాథపట్నాయక్, బూత్ కన్వీనర్ రవికుమార్ గౌడో, జినగ పుణ్యవతి, కె.శ్యామల, పట్టణ కార్య నిర్వాహక కార్యదర్శి దట్టి శ్రీను, ఐ టీడీపీ ప్రతినిధి నారాయణ, సచివాలయ కార్యదర్శులు బి.విల్సన్, జయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు. 15 వ వార్డులో మాజీ కౌన్సిలర్ నందిగామ సరస్వతి, సచివాలయం అడ్మిన్ షేక్ జీనాత్ లు పింఛన్లు అందించారు.

## శ్రమదానంతో మురుగునీరు తొలగింపు



**ఇచ్ఛాపురం, నవంబరు1(వార్త):** గొల్ల వీధి ధ్యానాంజనేయ విగ్రహం పరిసర ప్రాంతాల్లో సుమారుగా పది రోజులు నుంచి వర్షపు నీరు, బురద నిలువ ఉండడంతో ఆ నీరు ఎటువైపు వెళ్లటానికి వీలు లేని పరిస్థితుల్లో ప్రజలు ముడుకుల వరకు అదే నీటిలో రాకపోకలు సాగించి తీవ్ర ఇక్కట్లు పడుతున్నారు. ఆ ప్రాంతంలో గుడికి, బడులకు, కాలేజీలకు పోవాలన్న ఇది ఒకటే మార్గము. దీంతో తప్పనిసరి పరిస్థితుల్లో ప్రజలు వరదనీటిలోనే రాకపోకలు సాగించేవారు. ఈ విషయం గమనించిన జనసేన నాయకులు దాసరి రాజు, ఐ టీడీపీ మున్సిపల్ ఇన్‌చార్జి సాలిన జగదీష్‌యాదవ్, సాలిన రామారావు జేసీబీ తెప్పించి ఆ మురుగు నీటిని సన్నని కాలువల ద్వారా పల్లపు ప్రాంతానికి తరలించారు. దీంతో ఆ ప్రాంత వాసులు హర్షం వ్యక్తం చేశారు.

## భక్తులతో కిక్కిరిసిన ఆలయాలు

**మెళియాపుట్టి, నవంబరు 1(వార్త):** కార్తీక ఏకాదశి సందర్భంగా శివాలయాలు, విష్ణు ఆలయాలు భక్తుల తాకిడితో కిటకిటలాడాయి. ఏకాదశి పర్వదిన సందర్భంగా శనివారం భక్తులు గ్రామాల్లోని ఆయా ఆలయాలను దర్శించుకొని ప్రత్యేక పూజలను నిర్వహించారు. పలువురు వైష్ణవ భక్తులు మెళియాపుట్టిలోని పొందర వీధిలో అష్ట(ప్రహర)పూరి కార్యక్రమాన్ని నిర్విరామంగా సుమారు 24 గంటల పాటు హరి నామ సంకీర్తనలతో భజనలు, పూజా కార్యక్రమాన్ని అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. దీంతో మండల కేంద్రంతో పాటు పరిసర ప్రాంత ప్రజలు భక్తులు మహిళలు వచ్చి ప్రత్యేక దర్శనాలు చేసుకున్నారు.



## నారాయణలో ఆకట్టుకున్న స్టూడెంట్ లెడ్ కాన్ఫరెన్స్

* వినూత్న కార్యక్రమం నిర్వహించిన యాజమాన్యం
* ఆలోచింపజేసిన విద్యార్థుల ప్రదర్శనలు
* యాజమాన్యాన్ని అభినందించిన తల్లిదండ్రులు






**శ్రీకాకుళం, నవంబరు1 (వార్త):** శ్రీకాకుళం నగరంలోని మధురా నగర్‌లోగల నారాయణ ఇంగ్లీష్ మీడియం స్కూల్‌లో శనివారం 'స్టూడెంట్ లెడ్ కాన్ఫరెన్స్' అనే వినూత్న కార్యక్రమాన్ని యాజమాన్యం నిర్వహించారు. పాఠ్యంశాలకు సంబంధించి విద్యార్థులు ఎంతవరకు నేర్చుకున్నారు, వారి స్థాయి ఏమిటి అనేది నేరుగా తల్లిదండ్రులు తెలుసుకునేందుకు ఈ కార్యక్రమం దోహదపడుతుందని స్కూల్ ఆర్‌అండ్‌డీ మోహిని, జీఎం శివరాం అన్నారు. అక్కడ ఉన్న చిత్ర పటాలను చూపించి తమ పిల్లలు ఇచ్చే సమాధానంను తల్లులు తెలుసుకునేలా ఈ కార్యక్రమం రూపొందించడం జరిగిందని తెలిపారు. ఇటువంటి వినూత్న కార్యక్రమాల నిర్వహణ పట్ల నారాయణ సంస్థకు విద్యార్థుల తల్లిదండ్రులు అభినందనలు తెలిపారు. అలాగే విద్యార్థులు పలు ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఆర్ఐ రాంబాబు, జడ్‌సీ రమణమ్మ, ప్రిన్సిపాల్ భాస్కరరావు, వైస్ ప్రిన్సిపాల్ శిరీష, ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.











# పేదలకు అండగా కూటమి ప్రభుత్వం



**పోలాకి, నవంబరు 1(వార్త):** పేదల పాలిట పెన్నిధిగా, నిరుపేదలకు అండగా కూటమి ప్రభుత్వం ఎల్లప్పుడూ తోడుగా ఉంటుందని ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి అన్నారు. ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ కార్యక్రమంలో భాగంగా శనివారం ఆయన తలసముద్రం పంచాయతీ మల్లపేట గ్రామంలో లబ్ధి దారులకు సామజిక పింఛన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదల పక్షపాతిగా ప్రభుత్వం పనిచేస్తూ అర్హులందరికీ పింఛన్లు మంజూరు చేస్తున్నామన్నారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా రూ.4వేల పింఛను మన రాష్ట్రంలోనే ఇస్తున్నా మన్నారు. తీవ్ర అనారోగ్యంతో ఉండి, మంచానికే పరి మితమైన వారికి రూ.15 వేలు పింఛను మంజూరు చేసే కార్యక్రమం కూటమి ప్రభుత్వమే చేస్తుందన్నారు. పేదల సంక్షేమం, అభివృద్దే ప్రధాన అజెండాగా తమ ప్రభుత్వం ముందుకు సాగుతుందన్నారు. కార్యక్రమం లో నియోజకవర్గ సమన్వయకర్త బగ్గు అర్చన, రాష్ట్ర కళింగ కార్పొరేషన్ చైర్మన్ రోణంకి కృష్ణంనాయుడు, మండల పార్టీ అధ్యక్షులు మిరియాపల్లి వెంకటప్పల నాయుడు, పోలాక పీఏసీఎస్ చైర్మన్ భైరి భాస్కరరావు, మాజీ సర్పంచులు ప్రగడ సూరిబాబు, భావన ప్రసాద రావు, చిట్టి సింహాచలం, భైరి సుందరరావు, పండి శ్రీను, నవీన్, ఎంపీడీవో, సచివాలయం సిబ్బంది, కూటమి నాయకులు, అధికారులు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# లోక్ అదాలత్‌లో కేసుల రాజీకి కృషి చేయండి

**- జూనియర్ సివిల్ జడ్జి మాధురి**

**పలాస, నవంబరు1(వార్త):** జాతీయ లోక్ అదాలత్‌లో రాజీ పడదగ్గ క్రిమినల్ కేసులు రాజీ చేసుకోవా లని మండల న్యాయ సేవా సంఘం సేవా సంఘం అధ్యక్షులు, జూనియర్ సివిల్ జడ్జి యు. మాధురి తెలిపారు. శనివారం ఆమె పలాస జూనియర్ కోర్టులో పలాస, వజ్రపుకొత్తూరు పోలీసు, ఎక్సైజ్ అధికారులు, బ్యాంకు మేనేజర్స్, బీఎస్ఎన్ఎల్, చిట్ ఫండ్ అధికా రులతో ప్రత్యక్ష సమీక్ష సమావేశం నిర్వహించారు. ఉన్నత న్యాయస్థానాల ఆదేశాల మేరకు డిసెంబరు 13న నిర్వహించబోయే జాతీయ లోక్ అదాలత్ రాజీ పడదగ్గ క్రిమినల్ కేసులు, సివిల్ కేసులు, మనోవర్తి కేసులు, వాహన ప్రమాదం గురైన కేసులు, ఎక్సైజ్ కేసులు, చెక్ బౌన్స్ కేసులు సత్వరమే పరిష్కరిస్తామ`న్నారు. ఈ విషయం ప్రతి ఒక్కరూ భాగస్వాములై కక్షి దారులను చైతన్యవంతులు చేయాలని ఆమె కోరారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఫయాజ్‌అహ్మద్, ఉపాధ్యక్షులు బీకేఆర్ పట్నాయక్, జాయింట్ సెక్రటరీ జీఎంఎస్ అనిల్‌రాజ్, సీనియర్ న్యాయవాదులు పి.రాజరత్నంనాయుడు, తాండ్ర మురళి, జి.ప్రభాకర్‌రావు, కె.రజనీకుమార్, కె.లోకేశ్వ రరావు. టి.శ్యాంసుందర్రావు, ఎన్.తేజస్విరావు, కె.దేవ రాజు, చిట్టిబాబు, ఎక్సైజ్ ఎస్ఐ మల్లికార్జునరావు, కాశీబుగ్గ ఎస్ఐ నరసింహమూర్తి, ఏఎస్ఐ గోవింద రాజు, కోర్ట్ కానిస్టేబుల్ శ్రీను, ధర్మారావు, సూప రింటెండెంట్ కె.కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



## రాణ-లింగాలవలసలో ఉత్సాహంగా రచ్చబండ

**జలుమూరు, నవంబరు 1(వార్త):** రాణ-లింగాల వలస క్లస్టర్ ప్రాంతంలో నిర్వహించిన రచ్చబండ (కార్యకర్తలతో కృష్ణచైతన్య) కార్యక్రమం ఉత్సాహంగా జరిగింది. యువ నాయకులు డాక్టర్ ధర్మాన కృష్ణ చైతన్య ప్రధాన అతిథిగా పాల్గొని పార్టీ కార్యకర్తలతో ఆత్మీయంగా మమేకమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "ప్రతి గ్రామం అభివృద్ధి దిశగా ముందుకు సాగాలంటే కార్యకర్తల చైతన్యం, ప్రజల నమ్మకం రెండు కలిసివస్తేనే సాధ్యం" అన్నారు. గ్రామ స్థాయిలో ప్రభుత్వ పథకాల అమలుపై చర్చించి, ప్రజ లకు చేరువవ్వాలని సూచించారు. స్థానిక నాయకులు, కార్యకర్తలు ఉత్సాహంగా పాల్గొని కృష్ణచైతన్య నాయక త్వానికి మద్దతు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ వాన గోపి, జిల్లా ఉపాధ్యక్షుడు బగ్గు రామకృష్ణ, జిల్లా బూత్ కమిటీ అధ్యక్షుడు దామ మన్మథరావు, మండల బూత్ కమిటీ అధ్యక్షుడు పైడి విఠల్‌రావు, మండల బీసీ సెల్ అధ్యక్షులు పొన్నాడ విజయ్ కుమార్, నియో జకవర్గ వాలంటీర్ సెల్ అధ్యక్షుడు కరణం గణపతి, మండల ఉపాధ్యక్షుడు పాగోటి రాజప్పలనాయుడు, మండల యూత్ ఉపాధ్యక్షుడు కళ్యాణం శ్రీనివాస్, ఎంపీటీసీ సభ్యులు బుక్కా లక్ష్మణరావు, తర్ర జీవ రత్నం, వాన నగేష్, మండల సోషల్ మీడియా అధ్య క్షుడు కర్రి అయ్యప్ప, మూకళ్ల సత్యం పాల్గొన్నారు.



Printed and published and Owner by Chowdari Pramod Kumar , printed at Chowdari Printers, Near RTC complex, Arts colleage wall beside, Hodco colony,srikakulam-532001, AP.
Published at Near RTC complex, Arts colleage wall beside, Hodco colony, Srikakulam-532001. Editor: Chowdari Pramod Kumar, E-mail:jatheeyavaartha@gmail.com.cell. 9963063761, 9160000247, RNI/APTEL:2023/87546